ప్రచురణార్థమైన

భారత దేశ సర్వోన్నత న్యాయస్థానము

సివిల్ అప్పీల్ సంబంధిత కోర్ట్ అధికార పరిధి

**సివిల్ అప్పీల్ సంఖ్య-6600/2015**

రాయల్ సుందరం అలియన్స్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ---వాది

మరియు

మండల యాదగిరి గౌడ్ మరియు ఇతరులు ----ప్రతివాదులు

సి.ఎ.నెం.1954/2019 @ఎస్.ఎల్.పి(సి) నెం.5603/2019 @ సి.సి.నెం.11685/2016, సి.ఎ.నెం.178/2017 మరియు

సి.ఎ.నెం.1953/2019@ ఎస్.ఎల్.పి(సి) నెO.19797/2015

**తీర్పు**

**సంజె కిషన్ కౌల్, న్యాయమూర్తి.**

**సి.ఎ.నెO.6600/2015 మరియు సి.ఎ.నెO.1954/2019 @ఎస్.ఎల్.పి(సి) నెం.5603/2019 @ సి.సి.నెం.11685/2016**

1) ప్రతివాదుల క్రాస్ అప్పీళ్లుగా మా ముందుకు విచారణకు వచ్చిన ఒకే ఒక చట్టపరమైన వివాదం ఏమనగా. వాహన ప్రమాదంలో , అవివాహితుడు మరణం చెందినచో , గణనీయము గల , గణించు సంఖ్యగా, మరణించు వాని వయస్సు లేక అతనిపై ఆధారపడి ఉన్నవారి వయస్సు , పరిగణలోకి తీసుకొనవలెను.

2) సి.ఎ.నెం.6600/2015లో అప్పీలుదారులు ఇన్సూరెన్స్ కంపెనీ , మరియు వారి వకీలు ఆధారపడి ఉన్నవారి వయస్సును , గణనలోకి తీసుకొవాలని చెప్పగా , కాగా , గణించు సంఖ్య మృతుడి వయస్సు ఆధారంగా తీసుకొవాలని చెప్తూ హై కోర్ట్ పొరపాటు పడింది.

3) గౌరవ వకీలు వారి వాదనకు బలపరుస్తూ అన్వయించు ఆలోచనతో , రెండు తీర్పుల సంగ్రహమును, ఒకటి వారికి వ్యతిరేకంగా , మరియొకటి వారికి పక్షములో సమర్పించినారు. ఈ వివాదంను అనుసరించి , ఏమైనా , ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం పరిష్కరించిన తీర్పులు ఉన్నవా అని గౌరవ వకీలు గారిని ప్రత్యేకంగా ప్రశ్నించుట జరిగినది , వివిధములైన తీర్పులను పరిశీలించుట వలన ప్రయోజనం లేదనియు , మరియు ఈ విషయంలో ఈ కోర్ట్ యొక్క ఆఖరి దృక్కోణం ఏమిటి ?

4) ఈ కోర్ట్ , ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం " సుబేసింగ్ & మరియొకరు మరియు శ్యాంసింగ్ (మృతుడు) మరియు ఇతరులు [1] "సంబంధించిన , ఇట్టి వివాదం పై దృష్టిలోకి తీసుకొని , గణించు సంఖ్యకు మృతుడి వయస్సు మాత్రమే ఆధారంగా తీసుకోవాలని , అభిప్రాయపడిన విషయాన్ని, గౌరవ వకీలు నిజమేనని ఒప్పుకొనుట జరిగినది. ఏది ఏమైనా ఆయన వాదన ఏమంటే , ఈ తీర్పు, ఒకసారి చదివినట్లైతే, "మున్నాలాల్ జైన్ మరియు ఇతరులు విపిన్ కుమార్ శర్మ మరియు ఇతరులు[2] " సంబంధించి మునుపటి తీర్పు ఆధారపడి ఇట్టి ముగింపుకు జరిగిందని , తెలుపును. మున్నాలాల్ జైన్ తీర్పు తన వంతుగా , సరళవర్మ(శ్రీమతి) మరియు ఇతరులు మరియు ఢిల్లీ ట్రాన్స్ పోర్ట్ కార్పొరేషన్ మరియు ఇంకొకరు [3] తీర్పు మీద ఆధారపడటం జరిగింది , అట్టి అభిప్రాయాన్ని 'నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ మరియు ప్రణయ్ సేథీ మరియు ఇతరులు[4] తీర్పులో, రాజ్యాంగ ధర్మాసనం, నిర్ధారించుట జరిగింది. వరుస క్రమంగా తప్పిదం జరిగిందని , ఎందుకంటే, సరళా వర్మ ( పైన చెప్పిన ) మృతుడైన అవివాహితుడి కేసులో వ్యవహరించిలేదు,

---

1 (2018) 3 ఎస్.సి.సి. 18

2 (2015) 6 ఎస్.సి.సి. 347

3 (2009) 6 ఎస్.సి.సి. 121

4 (2017) 16 ఎస్.సి.సి. 680

అందుచేత 'ప్రణయ్ సేథీ కేసులో ఇవ్వబడిన అధికారిక అనుమతి, వల్ల ఎటువంటి ప్రయోజనం లేదని, వాదించుట జరిగినది. అందువలన కేవలం , సుబేసింగ్ (పైన చెప్పబడిన) లో అభిప్రాయాలను నిర్ధారణ వలన కూడా , ఈ న్యాయ పరమైన పరిస్థితిని , పరిష్కరించలేదు. వేరొక వైపు , మృతుడైన

అవివాహితుడి కేసులో , గుణించు సంఖ్య కొరకు ,ఆశ్రితుడి వయస్సు ఆధారపడి ఉండాలి గాని , మృతుడి వయస్సు కాదని, వ్యతిరేక అభిప్రాయాన్ని రెండు ద్విసభ్య ధర్మాసనం తీర్పులు తీసుకున్నాయి. 'న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ మరియు శాంతి పాతక్ (శ్రీమతి) మరియు ఇతరులు [5] కేసులో, వచ్చిన త్రిసభ్య ధర్మాసనం తీర్పును , ఆయన కూడా పేర్కొనుట జరిగింది. కానీ నిర్వివాదముగా అటువంటిది ఇచ్చిన వాస్తవముల మీద పరిష్కారము.

5. అప్పీలు దారులు వేసిన అప్పీలుకు సంబంధించి రాబోవు వృద్ధికి అనుమతించిన 50% , వివాదంలో లేదు, దాని పెంపుదల మాత్రమే కోరుతూ వచ్చిన ఈ విషయం మాత్రమే మా ముందున్నది. ఈ **విషయం** లో, ప్రణయ్ సేథీ కేసులో (పైన చెప్పిన) నిబంధనలకు లోబడి , న్యాయంగా 40% ప్రధానం చేయాల్సిందని పేర్కొనబడింది.

------------------

5. (2007) 10 ఎస్.సి.సి. 1

6. మేము దానికి సంబంధించి పరిష్కార ఆలోచన చేయు చున్నాము.

7. ఇన్సూరెన్స్ వారి దృక్పథం ఏమనగ మోటార్ ఆక్సిడెంట్ జరిగినచో దాని యొక్క నష్టం పూర్తి చేయవలెను. సదరు ఇన్సూరెన్స్ పాలన దారునికి వ్యక్తిగత నష్టం అయిన గాయము , మరియు చావు మరియు మూడవ వ్యక్తికి కల్గిన నష్టము పూడ్చవలెను. దానికి విధించిన ప్రీమియం ఈ విషయంలో ఏకరీతిగా ఉండును.

8. ఈ కోర్ట్ యొక్క న్యాయపరమైన తీర్పులు , సాధనమైన మేర ఒక నిర్ధిష్ఠమైన ఫార్ములాకు ప్రయత్నించి వాటి యొక్క నష్టపరిహారము విషయంలో వివిధ అంశములు పరిగణలోనికి తీసుకొని గుణించవలెను. సదరు మొత్తము పరిహారమును నిర్ణయించి అప్పీలు దారునికి చనిపోయిన వ్యక్తి తరపు వారికి , వారికి జరిగిన నష్టమునకు చెల్లింపు చేయవలెను. సదరు నష్టపరిహారము నిర్ణయమైన పిదప చనిపోయిన వ్యక్తి తరపు హక్కుదారులకు , లేదా వారిపై ఆధారపడిన వారికి మృతుడు ఉన్నప్పుడు వారికి లభించే సహకారము మేరకు చెల్లింపు చేయవలెను. ఆ విధముగా వారిపై ఆధారపడిన వారు సదరు డబ్బును తీసుకొనినచో , అది వారికి వారు కోల్పోయిన దానికి ఒక భాగముగా వారు ధీర్ఘకాలము బ్రతికినను, లేదా వారు చనిపోయిన వ్యక్తి వయస్సు కంటే వారి వయస్సు తక్కువగా యున్ననూ , అప్పుడు గుణించదగిన గుణకములు ఆ పరిస్థితులలో అనుకరించవలెను.ఈ

సందర్భముగా నష్టపరిహారము చెల్లింపు భాద్యత తప్పుచేయని సిద్ధాంతము , సెక్షన్ , 140 మోటార్ వెహికల్స్ చట్టము 1988లో నిర్దేశించినట్లు , ఈ కోర్ట్ పరిగణలోనికి తీసుకున్నట్లు , ఒక వేళ ఆధారపడిన వారికి నష్టము లేనప్పుడు , దాని గుణకములు వారికి రావలసినదాని కంటే తక్కువ కాకూడదు, సదరు సొమ్ము చనిపోయిన వారి తరపు కోల్పోయిన దాని భాగముగా అవును.[6]

9. సదరు హక్కు నిర్ధారించినప్పుడు , మృతుడు సహకారము అతనిపై ఆధారపడినవారికి అతను బ్రతికి ఉన్నప్పుడూ ఎంత చెందుతున్నదో , అంతగా నిర్ధారించవలెను. ఇక్కడ విశేషముగా చెప్పునది ఏమనగా, మరియు ఇన్సూరెన్స్ కంపెనీ న్యాయవాది యధార్ధముగా ఒప్పుకొన్నది ఏమనగ , మృతుడు వివాహితుడైనచో, నష్టపరిహారము చెల్లింపు విషయం అతని వయస్సు పరిగణలోనికి తీసుకొనబడును. ప్రస్తుతం మనముందు ఉన్న సమస్య ఏమనగా సదరు మృతుడు అవివాహితుడై ఉన్నప్పుడు , గుణకములకు వేరొక పద్ధతి అనుసరించుచు , హక్కుదారుల వయస్సు పై కూడా దృష్టి సారించరా ? మేము అట్టి సమస్యపై నిర్ణయమునకు వచ్చినది. ఏమనగా దానిని త్రోసిపుచ్చవలెను[6] .

6. సీ. మంజూరీ బేరా ( శ్రీమతి ) వర్సెస్ ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ మరియు ఇంకొకరు (2007) 10 ఎస్.సి.సి.643

10. మేము ఒకే విధమైన న్యాయము ఇటువంటి కేసులలో నిర్ధారించి దాని ప్రాముఖ్యమును మా దృష్టిలో ఉంచినాము. న్యాయము యొక్క నిశ్చితము చాలా ముఖ్యమైనది , న్యాయ నిర్ధారణ ఒకసారి అయిపోయిన పిదప , అది తరుచు మారకూడదు , అదే జరిగితే వాజ్యము అయోమయానికి గురి అగును. ఈ కోర్ట్ ఈ విషయములో దాని ఉద్దేశ్యమై , న్యాయపరమైన అంశములు కుదుర్చుటకు దీనిలో లేవనెత్తిన ప్రశ్నకు పరిష్కార ప్రయత్నం చేసినది.

11. ఒకసారి సుబేసింగ్ (పైన తెల్పిన) తీర్పును చూచిన , సదరు త్రిసభ్య న్యాయమూర్తులు మృతుని వయస్సును మాత్రమే పరిగణలోనికి తీసుకోవాలి కానీ , మృతుని తల్లితండ్రుల వయస్సును గుణకములు చేయనప్పుడు పరిగణలోనికి తీసుకోరాదని రూఢిగా చెప్పబడి ఉన్నది. ఈ తీర్పును నిస్సందేహముగా మున్నాలాల్ జైన్ (పైన తెల్పిన) దాని మీద అనుకరించి , ఈ విషయమై త్రిసభ్య ధర్మాసనము ఇచ్చిన తీర్పు ప్రకారం తీర్పు చెప్పడమైనది. ఆ తీర్పులోని సంబంధింత భాగము ఇక్కడ పొందు పరచడమైనది. ఇంకొకసారి సదరు సంగ్రహించిన భాగము ముగ్గురు న్యాయమూర్తుల తీర్పులోని అభిప్రాయము రేష్మాకుమారి ఇతరులు – మదన్ మోహన్ మరియు ఇతరులు [7] లోనిది రేష్మాకుమారి కేసులో సంబంధిత భాగము , సరళవర్మ (పైన తెల్పిన ) కేసును అనువదించుచు ఇచ్చినదే, కోల్పోయిన ఆధారం యొక్క నష్టము ఈ క్రింది విధముగా ఉన్నది.

7(2013) 9 ఎస్.సి.సి. 65

i) ఆదాయమును పరిగణలోనికి తీసుకొనేటప్పుడు చేర్పులు/తీసివేతలు పొందుపర్చవలెను.

Ii) మృతుని యొక్క వ్యక్తిగత ఖర్చులు మినహాయింపులు పరిగణలోనికి తీసుకోవలెను.

iii) గుణకములు మృతుని యొక్క వయస్సు ప్రాతిపదికన చేయవలెను.

ఇంకొక మూడవ విధానము ప్రాముఖ్యమైనది రేష్మా కుమారి కేసులో నిస్పష్టంగా చెప్పినది ఏ మనగ, అది ఇంకొకసారి న్యాయ పరిష్కారము కొరకు సరళ వర్మ కేసులోని న్యాయము చెప్పిన దానిపై , ఈ విషయమై మరల రాకూడదు.

12. ఇది ఒక్కటే కాదు , తదుపరి రాజ్యాంగ బెంచ్ ఇచ్చిన తీర్పు ప్రణయ్ సేథీ (పైన తెల్పినది) కూడా సుబేసింగ్ కేసులో గుణకములు గణించు విధము పైన ఉటకించబడినది.

13. ఈ విషయంలో ఇంకొకసారి పరిశీలించాలనే అవసరం లేదని మేము సంతృప్తి చెంది , మరియు ముగ్గురు న్యాయమూర్తుల తీర్పు , మరియు రాజ్యాంగ ధర్మాసనం వెలువరించిన తీర్పులో చెప్పబడినట్లుగా మృతుని వయస్సునే ప్రామాణికముగా తీసుకోవాలని , అతనిపై ఆధారపడిన వారి వయస్సు పరిగణలోని తీసుకోవద్దని చెప్పుటకు నమ్ముచున్నాము.

14. పైన తెల్పిన అంశము ఒక్క దానినే మా ముందు ఈ అప్పీలు నందు ఇన్సూరెన్స్ కంపెని వారు లేవనెత్తి నందున, ఇన్సూరెన్స్ కంపెని వారి వాదనలో యోగ్యత లేదని తెల్పడమైనది.

15. హక్కుదారుల విషయంలో మేము ముందుగానే గుర్తించనట్లు , వారికి క్రితంలోనే వారి భవిష్యత్తు కొరకు సహేతుకమైన డబ్బులు మంజూరు చేయబడిన , మేము ఈ విషయమై సదరు తీర్పులో జోక్యం చేసుకోనవలసిన అవసరం లేదని చెప్పడమైనది.

16. తదను గుణంగా సదరు రెండు అప్పీళ్లను కొట్టివేయుచు , కక్షిదారులు వారి ఖర్చులను వారే భరించవలసిందిగా చెప్పడమైనది ఏమైనా అప్లికేషన్ లో పెండింగ్ లో ఉన్నట్లయితే , అవి కూడా పరిష్కరించినట్లే.

**సివిల్.అప్పీల్ నెO.1953/2019@ ఎస్.ఎల్.పి(సి) నెO.19797/2015**

17. మెస్సర్స్ రాయల్ సుందరం అలియన్స్ భీమా కంపెని లిమిటెడ్ – మరియు మండల యాదగిరి గోల్డ్ మరియు ఇతరులు సివిల్ అప్పీలు నె o.6600/2015 కేసులో ఈ రోజున మేము వెలువరించిన

తీర్పులో, చనిపోయిన వ్యక్తి వయస్సునే ప్రామాణికం అనియు , వారిపై ఆధారపడిన అవివాహిత వ్యక్తి చనిపోయినను, వారి వయస్సును ప్రామణికముగా గుణకములు చేయరాదని , వెలిబుచ్చిన అభిప్రాయంతో కాదని తెలియపర్చినందున , మరియు ఆ ఒక్క అంశము మాత్రమే మా ముందు వాదించినందున, ఈ అప్పీలును కూడా రద్దు చేయడమైనది. అర్జీలు ఏవైనా పెండింగ్ లో ఉన్నచో అవి కూడా పరిష్కారము అయినట్లే.

**సివిల్.అప్పీల్.నెO.178/2017**

18. మెస్సర్స్ రాయల్ సుందరం ఎలియన్స్ భీమా కంపెని లిమిటెడ్ మరియు మండల యాదగిరి గోల్డ్ మరియు ఇతరులు సివిల్ అప్పీల్ నెంబర్ 6600/2015 కేసులో ఈ రోజు మేము వెలువరించిన తీర్పు ప్రకారం ప్రస్తుత కేసులో గుణకము 16 , అంతే కానీ చనిపోయిన వ్యక్తి వయస్సు ప్రామాణికం అని ఆక్షేపించిన ఉత్తర్వు ప్రకారం కాదు , దరిమిలా ఇప్పుడు దాని ప్రకారం చెల్లించదగిన డబ్బు ఈ క్రింది విధముగా ఉన్నది.

క్రమ సంఖ్య – వివరములు – మోటారు ఏక్సిడెంట్ క్లెయిమ్స్ ట్రిబ్యూనల్ – హై కోర్టు – చెల్లింపదగినది.

1 – జీతాలు రూ. 7242/- రూ. 7242/- రూ. 7242/-

2 – సంవత్సరిక ఆదాయము రూ. 86,904 రూ. 86,904 రూ. 86,904

(7242 X12) (7242X12) (7242X12)

3 – భవిష్య ఆశ ఏమి లేదు ఏమి లేదు 50%=1 ,30,356/-

4 – తగ్గింపు 1/ 3 50% 50%=65,178

5 – గుణకము 8 11 16

(తల్లిదండ్రుల సగటు (తల్లిదండ్రుల సగటు ( మృతులు వయస్సు)
సగటు వయస్సు సగటు వయస్సు (65 ,178X16= 10,42,848)
ఆధారముగా 57 ½ 54 మరియు 53
సంవత్సరములు.) సంవత్సరములు.)

6 – సహచరుడని కోల్పోయినందున 2000/- 2000/- 30 ,000/-

7 – మొత్తం 4 ,65,488/- 4,79,972/- 10,72,848/-

8 – తేడా ఏమీలేదు ఏమీలేదు 5 ,92,876/-

9 – వడ్డీ 9% 9% 9%

19. మా దృష్టికి వచ్చినది ఏ మనగ , ప్రతివాదుల తరపు గౌరవ న్యాయవాది విచారణ ఏ మనగ, ఈ మార్పు కేవలం గుణకములు మార్పు వలననే వచ్చినది , కానీ సదరు విషయం అప్పీలు నందు లేవనెత్త లేదు. స్పెషల్ లీవ్ పిటిషన్ పొందుపరచిన (4) అంశము ఈ వ్యవహారము కొరకు బహుళముగా సరిపోవునని మేము తలచినాము. కావున సదరు విషయమై పైన పేర్కొనబడిన వరకు ఈ అప్పీలు ఆమోదించడమైనది.

అర్జీలు ఏమైనా పెండింగ్ లో ఉన్నచో, అవి కూడా పరిష్కారము అయినట్లే.

ఎస్.ఎ.బాబ్డ్ – న్యాయమూర్తి

సంజయ్ కిషన్ కేల్ – న్యాయమూర్తి

మోహన్ .ఎమ్.శాంతన గౌదర్ – న్యాయమూర్తి

న్యూఢిల్లీ

ఏప్రిల్ 09,2019

గమనిక : స్థానిక భాషలో అనువదించబడిన తీర్పు , అతడు/ఆమె యొక్క స్థానిక భాషలో అర్థం చేసుకోవడానికి మాత్రమే పరిమితము . ఇది ఏ ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించరాదు. అనువదించిన స్థానిక భాష తీర్పు మూలము ఆంగ్లమున గల తీర్పు మూలము ఆంగ్లమున గల తీర్పు ప్రామాణికమైనది.